

నారాయణపేట జిల్లా ఉప్పర్‌పల్లిలో మాట్లాడుతున్న ఎంపీ డీకే అరుణ

నిధులను సద్వినియోగం చేసుకోవాలి

- స్వచ్ఛతో అవార్డులు సాధించి ఆదర్శంగా నిలవాలి
- హామీల అమలులో కాంగ్రెస్ సర్కార్ విఫలం
- మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ

మక్తల్, అక్టోబర్ 26(విజయక్రాంతి): గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకోవాలని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ సూచించారు. సోమవారం నారాయణ పేట జిల్లా మక్తల్ మండలం ఉప్పర్‌పల్లిలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ.20 లక్షలతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ఆమె ప్రారంభించారు. గ్రామంలో పరిశుభ్రత పాటిస్తూ స్వచ్ఛతలో అవార్డులు సాధించి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. అనంతరం ఉట్కూరు మండల కేంద్రంలో ఎంపీ లాడ్స్ నిధులు రూ.10 లక్షలతో నిర్మించిన సామూహిక పనుల షెడ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహబూబ్‌నగర్ పార్లమెంట్ పరిధిలో కేంద్ర ప్రభుత్వ నిధులతో జాతీయ రహదారుల పనులు జరుగుతున్నాయన్నారు. మక్తల్ ప్రాంతంలో రహదారుల నిర్మాణానికి పలుమార్లు శంకుస్థాపనలు చేసినప్పటికీ పనులు ముందుకు సాగడం లేదని విమర్శించారు. కాంట్రాక్టర్లకు బిల్లులు సకాలంలో చెల్లించకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంపై ప్రశ్నలు లేవనెత్తిన ఆమె మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం, తులం బంగారం, నిరుద్యోగ భృతి వంటి హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ప్రజలంతా ఐక్యంగా ఉండి వికసిత్ భారత్ నిర్మాణానికి సహకరించాలని పిలుపునిచ్చారు. అనంతరం ఉట్కూరు మండలం బిజ్వార్ గ్రామంలోని అంబాత్రయం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆదిత్య పరశ్రీ స్వామి ఆశీర్వచనాలు అందుకున్నారు. ఈ కార్యక్రమాల్లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పగడాకుల శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్, లక్ష్మీకాంత్ రెడ్డి, బలరాం రెడ్డి, తిరుపతి రెడ్డి, లక్ష్మీ శ్యామ్ సుందర్, మండల నాయకులు, సర్పంచ్ రవితేజ తదితరులు పాల్గొన్నారు.

ఎర్రవల్లిలో నీటి పారకంపై రిపోర్ట్

- కలెక్టర్‌కు ఇరిగేషన్, హార్టికల్చర్ అధికారుల అందజేత
- పాండురంగ రిజర్వాయర్ నుంచి 'డ్రిప్' సంపులోకి జలాలు?
- భారీగా కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు నీటి తరలింపు?
- నివేదికలో ఏమున్నదని స్థానికంగా తీవ్ర చర్చ



ఎర్రవల్లిలోని డ్రిప్ లైన్‌ను పరిశీలిస్తున్న ఇరిగేషన్, హార్టికల్చర్ అధికారులు

గజ్వేల్, అక్టోబర్ 26 : బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఫామ్‌హౌస్‌లోకి నీటి పారకంపై రిపోర్ట్ రెడీ అయ్యింది. ఆ నివేదికను కలెక్టర్ సమర్పించినట్లు నీటిపారుదల, ఉద్యానవన శాఖ అధికారులు వెల్లడించారు. అయితే, ఆ నివేదికలో ఏమున్నదనే అంశం ఇప్పుడు స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. పాండురంగ రిజర్వాయర్ ద్వారా కొండపోచమ్మ ప్రాజెక్టు నీటిని ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు భారీ స్థాయిలో నీరు పంపిణీ అవుతున్నట్లు ఇటీవల ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచారణకు ఆదేశించారు. హార్టికల్చర్ డీడీ సువర్ణ, ఇరిగేషన్ శాఖ ఈఈ శ్రీనివాస్, డీఈ చండీరామ్ సిబ్బందితో కలిసి పాండురంగ రిజర్వాయర్, ఎర్రవల్లిలోని సంపు హౌస్, డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థను పరిశీలించారు. స్థానికులు తెలిపిన ప్రకారం.. సంప్‌హౌస్ నుంచి కేసీఆర్ ఫామ్‌హౌస్‌లోని బావిలోకి గతంలో పైప్‌లైన్ల ద్వారా నీరు తరలించినట్టు అధికారులు తెలుసుకున్నారు. కొండపోచమ్మ ప్రాజెక్టు కాలువల తూముల ద్వారా ఫామ్‌హౌస్‌లోకి సాగునీరు అందుతున్నట్లు ప్రచారం జరిగినది తెలిసిందే. అయితే, పాండురంగ రిజర్వాయర్ నుంచి ప్రత్యేక పైప్‌లైన్ కేసీఆర్ వ్యవసాయ క్షేత్రంలోని బావిలోకి వెళ్తున్న దన్న విషయం బయటకు రావాల్సి ఉంది.

ఉమ్మడి వ్యవసాయం పేరుతో జల దోపిడీ?

పాండురంగ రిజర్వాయర్, డ్రిప్ ఇరిగేషన్ సంప్‌ల తనిఖీల్లో విచారణాధికారులు పలు కీలక అంశాలను గుర్తించినట్లు తెలుస్తోంది.

ఎర్రవల్లి, నరసన్నపేటల్లో ఉమ్మడి వ్యవసాయం పేరుతో కేసీఆర్ తన పంట పొలాలకు నీటిని తరలించారనే అనుమానాలు అధికారులకు కలిగినట్లు సమాచారం. ఉమ్మడి సాగు పేరుతో డ్రిప్ ఇరిగేషన్ పనిముట్లను సబ్సిడీ ద్వారా రైతులకు కేసీఆర్ పంపిణీ చేయించినట్లు చేసినట్లు తెలుస్తోంది. నెటాఫీమ్ మైక్రో ఇరిగేషన్ సంస్థ ద్వారా ఈ డ్రిప్ ఏర్పాటు పనులు ఎర్రవల్లిలో నిర్వహించారు. ఆ సంస్థ సహకారంతోనే కేసీఆర్ వ్యవసాయ క్షేత్రానికి నీటిని తరలించడానికి పైప్‌లైన్ నిర్మించుకోవవచ్చన్న అన్న సందేహాలు అధికారులు వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. కాగా, కలెక్టర్‌కు నివేదిక అందించామని చెబుతున్న విచారణాధికారులు.. అందులో ఉన్న సమాచారాన్ని విలేకరులకు కూడా వివరించలేదు. ఈ క్రమంలో ఆ రిపోర్టులో ఎలాంటి వివరాలు ఉన్నాయోనన్న ఉత్కంఠ గజ్వేల్ ప్రాంత ప్రజల్లో నెలకొంది.

పెరిగిన పసుపు ధర



- పుష్కరకాలం తర్వాత క్వింటాలుకు రూ.19,253
- కేసముద్రం మార్కెట్‌లో రికార్డు



మహబూబాబాద్, అక్టోబర్ 26 (విజయక్రాంతి): పుష్కరకాలం తర్వాత పసుపు ధర అనూహ్యంగా పెరిగింది. గత వారం క్వింటాలుకు గరిష్టంగా రూ.14 వేల నుంచి రూ.15 వేల వరకు పలకగా సోమవారం ఏకంగా రూ.4 వేల పైచిలుకు ధర పెరిగి రూ.19 వేలకు ఎగబాకింది. 2009లో క్వింటాలు పసుపుకు రూ.16 వేల గరిష్ట ధర లభించగా, మళ్లీ ఇప్పుడు రూ.16 వేలకు మించడం విశేషంగా మారింది. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌లో పసుపు కాడిరకం గరిష్టంగా రికార్డు ధర క్వింటాలుకు రూ.19,253 పలికింది. గోళా రకం పసుపు ధర క్వింటాలుకు రూ.18,566 పలికింది. మహబూబాబాద్ జిల్లా ఆలేరు గ్రామానికి చెందిన రైతు కే అశోక్ గత ఏడాది పండించి నిల్వచేసిన పసుపు పంటను సోమవారం కేసముద్రం మార్కెట్‌కు విక్రయానికి తెచ్చారు. నాణ్యమైన పంట కావడంతో వ్యాపారులు పోటీపడి పసుపు పంటకు అత్యధిక ధర నిర్ణయించడంతో ఆయన సంతోషం వ్యక్తం చేశారు. తాము గత ఏడాది పసుపు పండించిన సమయంలో పసుపు కు ఆశించిన ధర లేకపోవడంతో జాగ్రత్తగా నిలువ చేశామని, ప్రస్తుతం ధర పెరగడంతో విక్రయానికి తేగా, ఊహించని విధంగా ధర లభించిందన్నారు. ఇప్పటికే పంట విస్తీర్ణం తెలంగాణ రాష్ట్రంలో గణనీయంగా తగ్గిందని, ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో పంట దిగుబడి తగ్గి రానున్న కాలంలో పసుపు కు మరింత డిమాండ్ పెరిగే అవకాశాలు ఉన్నాయని, దీనివల్ల పసుపు ధర మరింత పెరిగే అవకాశాలు ఉన్నట్లు వ్యాపార వర్గాలు వెల్లడించాయి.

హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
డివిజన్– 30, GHMC

NIT No.32 : NIT No. 32/E.E. 30/GHMC/2026–27, **తేది: 24–10–2026**
పని పేరు: డివిజన్ 30, KZ, GHMC పరిధిలో వివిధ సివిల్ ఇంజినీరింగ్ పనులు. **అంచనా మొత్తం/ (రూ. లక్షలలో) :** 41.50. **బిడ్ల స్వీకరణకు ప్రారంభ తేది/ చివరి తేది & సమయం:** బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 26–10–2026న ఉ.11.00గం. మరియు బిడ్ల స్వీకరణకు చివరి తేది & సమయం: 02–11–2026న ఉ. 11.00గం. **అధికారి పేరు & చిరునామా:** ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్–30, GHMC, 5వ అంతస్తు, అబిడ్స్ పార్కింగ్ కాంప్లెక్స్, అబిడ్స్, హైదరాబాద్. తదుపరి వివరాలను ఇ–ప్రొక్యూర్‌మెంట్ వెబ్‌సైట్ www.tender.telangana.gov.in నందు చూడవచ్చును.
సం/– ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, డివిజన్–30,GHMC
DIPR- Ro.No.12476-PP/CL/ADVT/2026-27, తేది: 26–10–2026

దేవాదాయ–ధర్మాదాయ శాఖ
శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి దేవస్థానము
కుషాయిగూడ, కాప్రా మండలం, మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లా,
Lr.No./SPVSD/2026 బహిరంగ వేలం ప్రకటన తేది. 26–10–2026
ఇందు మూలముగా సమస్త ప్రజలకు, వ్యాపారస్తులకు తెలియజేయునది, కుషాయిగూడ, కాప్రా మండలం, మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లా, శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి దేవస్థానం, దేవస్థానమునకు చెందిన వివిధ బహిరంగ వేలములు తేది. 05–11–2026, గురువారం రోజున దేవాదాయశాఖ, అధికారుల సమక్షములో నిర్వహించబడును. కావున ఆసక్తి కలవారు ఈ క్రింది విధముగా డిపాజిట్ చెల్లించి పాటలో పాల్గొనవలసినదిగా తెలియచేయడమైనది.

క్ర.సం.	వేలము వివరములు	డిపాజిట్ సొమ్ము	పాట కాలపరిమితి
1	షాపు నెం. 9 లైసెన్స్ హక్కు	రూ.1,00,000/–	01–12–2026 నుండి 30–11–2029 (3 సం.లు)
2	టెంకాయ,పూజా సామాగ్రి అమ్ముకొను, కొబ్బరి ముక్కల సేకరణ లైసెన్స్ హక్కు	రూ.50,000/–	01–01–2027 నుండి 31–12–2027 (1 సం.)

పూర్తి వివరములు కొరకు దేవస్థానం కార్యాలయం నందు సంప్రదించగలరు.
సం/– ఫౌండర్ చైర్మన్ సం/– కార్యనిర్వహణాధికారి
DIPR- Ro.No.12490-PP/CL/ADVT/2026-27, తేది: 26–10–2026



సిరిసిల్లలో రథోత్సవంలో పాల్గొన్న విప్ ఆది శ్రీనివాస్, భక్తులు

సిరిసిల్లలో శ్రీవారి రథోత్సవం

- హాజరైన విప్ ఆది శ్రీనివాస్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 26 (విజయక్రాంతి): సిరిసిల్లలో శ్రీ శాల లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా సోమవారం నిర్వహించిన స్వామివారి రథోత్సవ మహోత్సవంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి కేటీఆర్ అత్యవసర వైద్య పరికరాలను అందజేశారు.

వెంకన్న సేవలో కేటీఆర్

- గోవింద నామస్మరణతో మార్మోగిన లింగన్నపేట
- వైభవంగా శ్రీవారి గరుడసేవ
- స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన కేటీఆర్

గంభీరావుపేట, అక్టోబర్ 26 (విజయక్రాంతి): గోవింద నామస్మరణ, వేద పండితుల మంత్రోచ్చారణలు, భక్తుల కోలాహలం నడుమ రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లింగన్నపేట ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. గంభీరావుపేట మండలం లింగన్నపేటలో కొలువుదీరిన వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు నేత్రపర్వంగా కొనసాగుతున్నాయి. ఏడు రోజుల బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం నిర్వహించిన శ్రీవారి గరుడసేవ భక్తజన సందోహం మధ్య వైభవోపేతంగా సాగింది. గరుడ వాహనంపై విహరిస్తున్న శ్రీవారిని దర్శించుకునేందుకు జిల్లా నలుమూలల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. 'గోవిందా.. గోవిందా..' అంటూ భక్తులు చేసిన నామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. గరుడసేవలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. గరుడ వాహనాన్ని లాగారు. వేద పండితులు ఆయనకు ఆశీర్వచనం అందించారు. కేటీఆర్‌తో సెల్ఫీలు దిగేందుకు చిన్నారులు, మహిళలు, యువకులు పోటీ పడ్డారు. భక్తుల రద్దీ నేపథ్యంలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ చైర్మన్ పాపారావు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో న్యాప్‌స్కాబ్ చెర్మన్ కొండూరు రవీందర్‌రావు, సర్పంచ్ పిట్ల ఎల్లయ్య, సెస్ డైరెక్టర్ గొరినేని నారాయణరావు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, మండల అధ్యక్షుడు పాపగారి వెంకటస్వామి గౌడ్ పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ)
అస్సెట్ రికవరీ శాఖ
1వ అంతస్తు, టెక్నో క్రాఫ్ట్స్ ఇండస్ట్రియల్ ఎస్టేట్స్, బాలానగర్, మెయిన్‌రోడ్డు, హైదరాబాద్–500037

తాకట్టు క్రింద వాహనం అమ్మకం కొరకు ఇ-వేలం ప్రకటన
శ్రీ బీరెడ్డి నరసింహారెడ్డి నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు బకాయి 30–09–2026 నాటికి రూ. 28,17,941.24 /– (ఇరవై ఎనిమిది లక్షల పదిహేడు వేల తొమ్మిది వందల నలభై ఒక్క రూపాయల ఇరవై నాలుగు పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, వ్యయాలు మరియు చార్జీలతో రాబట్టుకొనుటకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు తాకట్టుపెట్టబడిన/ ఛార్జ్ చేయబడిన, బ్యాంక్ ద్వారా జప్తు విధానం ద్వారా స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన వాహనం " ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా" మరియు " అక్కడ ఏమున్నదో అదే" ప్రాతిపదికన 13–11–2026న విక్రయించబడతాయని ప్రత్యేకించి రుణగ్రహీత (లు)/ హామీదారు (లు)కు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.
రిజర్వుధర మరియు బయానా డిపాజిట్, బిడ్ పెంపుదల కూడా దిగువ ఇవ్వబడింది.

రుణగ్రహీత (లు)/ హామీదారు (లు) పేరు మరియు చిరునామా: శ్రీ బీరెడ్డి నరసింహారెడ్డి, తండ్రి లేట్ శ్రీ లింగారెడ్డి, ప్లాట్ నం. 53, G–4, అశ్విని హోమ్స్, రోడ్ నం.70, జూబ్లీహిల్స్, హైదరాబాద్–500013 మరియు విల్లా నం. 7, విల్లా గ్రీన్స్, రాజేంద్రనగర్ మండలం, గండిపేట్, హైదరాబాద్–500075.

వాహనం వివరణ

క్ర. సం.	వాహనం వివరణ	వివరాలు	రిజర్వు ధర / బయానా/ బిడ్ పెంపుదల
1	రిజిస్ట్రేషన్ నెంబరు	TS 08 HA 1292	
2	నమోదిత యజమాని	శ్రీ బీరెడ్డి నరసింహారెడ్డి	
3	రిజిస్ట్రేషన్ తేది	31-03-2020	Rs.3,10,000/- (మూడు లక్షల పదివేల రూపాయలు మాత్రమే)
4	వాహనం తరగతి / రంగు	/Silver Metallic	
5	వినియోగించిన ఇంధనం	Diesel	
6	తయారీ / మోడల్	(Toyota Innova 2.5V (E4) BSIV (7S) (Silver Metallic), BSIV (7S)	Rs.31,000/- (ముప్పై ఒక్క వేల రూపాయలు మాత్రమే)
7	ఛాసిస్ నెంబరు	MBJ11JV4007532974~0515	
8	ఇంజిన్ నెంబరు	2KDS535670	Rs.3,100/- (మూడు వేల ఒక వంద రూపాయలు మాత్రమే)
9	తయారీ నెల / సంవత్సరం	05/2015	
10	RTA	RTO-Rangareddy.	


ఇ– వేలం తేది మరియు సమయం: 13–11–2026 మ. 12.00 గం. నుండి మ. 03.00 గం.
(5 నిమిషాల అపరిమిత ఆటో ఎక్స్‌టెన్షన్స్‌తో) ఇ–వేలం వెబ్‌సైట్ **https://www.bankeauctions.com**
బయానా దాఖలుకు చివరి తేది : 13–11–2026న ఉ. 11.00 గం. వరకు
వాహనాల తనిఖీ కొరకు తేది మరియు సమయం: 12–11–2026న ఉ. 11.00 గం.నుండి సా. 04.00 గం.
బయానా మరియు బిడ్ మొత్తం చెల్లింపు కొరకు బ్యాంకు ఖాతా & IFSC కోడ్ వివరాలు – A/c No. –560001980050000; IFSC Code–UBIN0556009.
ఖాతా పేరు / శాఖ–ఇన్‌వార్డ్ RTGS/అస్సెట్ రికవరీ శాఖ, హైదరాబాద్

లాగిన్ ఐడి & పాస్‌వర్డ్, డేటా అప్‌లోడింగ్ బిడ్ డాక్యుమెంట్స్ దాఖలు, ఆన్‌లైన్‌లో శిక్షణ/ ప్రదర్శన , ఇంటర్ సే బిడ్డింగ్ మొ.వాటిలో సహాయం కావల్సిన ఆసక్తిగల బిడ్డర్లు సంప్రదించండి: **https://www.bankeauctions.com, M/s. C1 India Pvt Ltd,** టెలీ: హెల్ప్‌లైన్ నం.7291981124/25/26 మొబైల్ నం.: 9948182222, శ్రీ ధరణి కృష్ణ, హెల్ప్‌లైన్ ఇ–మెయిల్ ఐడి: **dharani.p@c1india.com & support@bankeauctions.com.**
ఆన్‌లైన్ ఇ–వేలం బిడ్ ఫారం కలిగిన ఇ–వేలం టెండరు డాక్యుమెంట్, డిక్లరేషన్, ఆన్‌లైన్ ఇ–వేలం అమ్మకం యొక్క సాధారణ నియమ నిబంధనలు https://www.bankeauctions.comలో లభిస్తాయి.
బిడ్ దాఖలుకు ముందు వాహనం యొక్క కండిషన్ మరియు డాక్యుమెంటేషన్ గురించి తనిఖీ చేసుకొని మరియు సంతృప్తి చెందుట ఆసక్తిగల బిడ్డర్ల బాధ్యత. ఎవరైనా వ్యక్తి లేదా కార్పొరేట్ పాల్గొన్నప్పుడు అన్ని విధాలుగా అమ్మకం క్రింద ఆస్తిని ప్రభావితం చేయు క్లెయిమ్‌లు / బకాయిలు మరియు ఆస్తులుగా తమకు తాము బిడ్డర్లు సంతృప్తి చెందినట్లుగా భావించగలరు.
బ్యాంకుకు తెలిసిన ఉత్తమ పరిజ్ఞానం మేరకు ఆస్తి / వాహనంపై ఎటువంటి తాకట్టు రుణభారాలు లేవు. అయితే కాగోరు బిడ్డర్లు వేలానికి ఉంచబడిన తాకట్టు రుణభారాలు మరియు ఆస్తిని ప్రభావితం చేయు క్లెయిమ్‌లు / హక్కులు / బకాయిలు గురించి తమ బిడ్ దాఖలుకు ముందు తమ స్వంత విచారణలు చేసుకోవలెను. ఇ–వేలం అమ్మకం ఎటువంటి ప్రాతినిధ్యం వహించదు మరియు ఆస్తి అమ్మకానికి బ్యాంకు ఏదేని నిబద్ధత లేదా ఏదేని ప్రాతినిధ్యం కలిగిఉన్నట్లుగా భావించరాదు. ఏదేని మూడవ పార్టీ క్లెయిమ్‌లు / హక్కులు / బకాయిల కొరకు ఏవిధంగాను బ్యాంకు బాధ్యత వహించదు.
వేలం సంబంధిత విచారణల కొరకు శాఖను సంప్రదించండి లేదా ఇ–మెయిల్ **ubin0556009 @ unionbankofindia.bank.in**కు ఇ–మెయిల్ చేయండి. లేదా సంప్రదించండి **చీఫ్ మేనేజర్, యతీష్ భట్ (8077983839) / డీలింగ్ ఆఫీసర్, యుగంధర్ కూన (9493268455).**
తేది: 26–10–2026, ప్రదేశం: హైదరాబాద్ అధీకృత సంతకందారు,యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ARB

కేఆర్ఎంబీ సమావేశం వాయిదా!

- నవంబర్‌లో నిర్వహించే అవకాశం

హైదరాబాద్, అక్టోబర్ 26 (విజయక్రాంతి) : కృష్ణానది యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) కీలక సమావేశం మరోసారి వాయిదా పడింది. మంగళవారం నిర్వహించాల్సిన సమావేశాన్ని బోర్డు వాయిదా వేసింది. తిరిగి నవంబర్‌లో నిర్వహించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే, ఏ రోజు అనేది స్పష్టత రావాల్సి ఉంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల వినియోగం, నీటి పంపిణీ, ప్రాజెక్టుల వారీగా నీటి కేటాయింపుల వంటి కీలక అంశాలపై ఈ సమావేశంలో చర్చించాల్సి ఉంది. కృష్ణా జలాల వివాదాలపై ఈ భేటీలో కీలక నిర్ణయాలు తీసుకోవచ్చనే అభిప్రాయాలు వెల్లడయ్యాయి. అయితే, సమావేశం వాయిదా పడింది. తెలంగాణ ప్రభుత్వ అభ్యర్థన మేరకు సమావేశాన్ని వాయిదా వేసినట్లు గతంలో సమాచారం వెలువడింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మహారాష్ట్ర పర్యటన నేపథ్యంలో సమావేశాన్ని మంగళవారానికి వాయిదా వేసినట్లు తెలిసింది. తాజాగా మంగళవారం జరగాల్సిన సమావేశం కూడా వాయిదా పడటంతో తదుపరి భేటీ ఎప్పుడు నిర్వహిస్తారన్న దానిపై ఉత్కంఠ నెలకొంది. కృష్ణా జలాల వినియోగం, ప్రాజెక్టుల నిర్వహణ, నీటి



వాటాలపై రెండు రాష్ట్రాల మధ్య ఉన్న అంశాల పరిష్కారానికి కేఆర్ఎంబీ సమావేశాలు కీలకంగా మారాయి. అయితే, సమావేశం వాయిదాకు సంబంధించిన పూర్తి వివరాలు, తదుపరి తేదీపై బోర్డు అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

తెలంగాణ గ్రామీణ బ్యాంక్
మరిపెడ శాఖ: ఇండియన్ ఆయిల్ పెట్రోల్‌బంక్ ప్రక్కన, మెయిన్‌రోడ్, మరిపెడ బంగ్లా–506315. 9490153769

బంగారు ఆభరణాల వేలం అమ్మకం ప్రకటన
దిగువ తెలిపిన వ్యక్తులకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా వారి రుణ ఖాతాలలో బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనారు రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా వారికి పంపిన నోటీసులు అందజేయబడకుండా బ్యాంక్‌కు తిరిగి వచ్చినవి. ఫోన్‌ద్వారా వారికి చేసిన అభ్యర్థనలు నిష్ఫలమైనాయి అందువల్ల 02–11–2026న లేదా ఆలోగా బకాయి మరియు ఇతర ఛార్జీలు చెల్లించవల్సిందిగా మరియు తాకట్టు పెట్టిన సెక్యూరిటీలను విడిపించుకోవల్సిందిగా వారిని కోరడమైనది. లేనియెడల సదరు సెక్యూరిటీలు బ్యాంక్ పూర్తి విచక్షణ మేరకు తదుపరి నోటీసు లేకుండా 02–11–2026న మ. 3.00 గంటలకు లేదా ఏదేని ఇతర అనుకూలమైన తేదీన బ్యాంక్ ఆవరణ వద్ద రుణగ్రహీత ఖర్చుతో బహిరంగ వేలంలో బ్యాంక్ ద్వారా విక్రయించబడతాయి.

రుణ ఖాతా నంబర్లు	రుణగ్రహీత పేరు	రుణ మొత్తం	స్థూల బరువు గ్రాములు
79092310225	బానోతు మంత్రు, C–9, దుబ్బతాండ, తాళ్ళపూసపల్, మరిపెడ, మహబూబాబాద్–506316	Rs. 43,000/-	7.3 గ్రాములు

గమనిక: బకాయి మొత్తం బంగారు రుణాలు మరియు ఏవేని ఇతర లోన్ / క్రెడిట్ సదుపాయం క్రింద పార్టీ యొక్క బకాయిలు అన్నింటిని కలుపుకుని ఉంటుంది.
తేది: 26–10–2026, ప్రదేశం: మరిపెడ శాఖ మేనేజర్

SBI భారతీయ స్టేట్ బ్యాంక్
హోమ్ లోన్ సెంటర్, బంజారా హిల్స్–21118
6–3– 251/7/1&2, జ్యోతి ప్రైమ్, 1వ అంతస్తు, బ్లాక్ నం.3, వార్డు నం.6, రోడ్ నం.1, ఎర్రమంజిల్ కాలనీ, బంజారా హిల్స్, హైదరాబాద్–500034

డిమాండ్ నోటీసు
[సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ (3)తో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13 (2) క్రింద]
మీ అభ్యర్థన మేరకు దిగువ తెలిపిన వ్యక్తి (లు) బ్యాంక్ పేరున సెక్యూరిటీ ఇంటరెస్ట్ కల్పిస్తూ వివిధ ఆస్తులపై ఆర్థిక సహాయం విధానం ద్వారా కాలానుగతంగా వివిధ రుణసదుపాయాలు **భారతీయ స్టేట్ బ్యాంక్, గోల్డెన్ జూబ్లీ శాఖ (18395), హైదరాబాద్** మంజూరు చేసింది. బ్యాంక్ పేరున సెక్యూరిటీ ఇంటరెస్ట్ కల్పిస్తూ టైటిల్ డీడ్స్ డిపాజిట్ విధానం ద్వారా మీచే తనఖాపెట్టబడిన ఆస్తి(లు) వివరాలు దిగువ తెలియజేయబడినవి. రుణగ్రహీతచే బ్యాంక్‌కు బకాయి మొత్తం తిరిగి చెల్లించుటలో మీరు విఫలమైనందున సదరు ఖాతాలు పరిపాలనా కారణాలవల్ల **భారతీయ స్టేట్ బ్యాంక్, హోమ్‌లోన్ సెంటర్, బంజారా హిల్స్, హైదరాబాద్**కు బదిలీ చేయబడినవి. అందువల్ల దిగువ సంతకందారు ఈ నోటీసు జారీ చేయుటకు అధీకృత మరియు ప్రాధికారతను కలిగి ఉన్నారు. మీ ఖాతాలు రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం **10–10–2026**న నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడినవి. బ్యాంక్‌కు బకాయి తిరిగి చెల్లించవలసిందిగా మిమ్మల్ని కోరుతూ రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా మీకు పంపిన **13–10–2026** తేదీగల డిమాండ్ నోటీసు బ్యాంక్ ద్వారా ఎక్నాలెడ్జ్‌మెంట్స్ స్వీకరించకుండ లేదా తపాలా శాఖ ద్వారా బ్యాంక్‌కు తిరిగి వచ్చినవి. అందువల్ల ఈ నోటీసు జారీ చేయడమైనది.
A/c. No.'s: 44130934795 (Home Loan) & 44132002954 (SBI Suraksha)
రుణగ్రహీత పేరు & చిరునామా: శ్రీ కిరణ్ మేకా, తండ్రి శ్రీ మేకా డి.రాజు, చిరునామా: MIG–100, సాత్విక్ హౌస్, GHMC వాలీబాల్ కోర్టు దగ్గర, KPHB 7వ ఫేజ్, కూకట్‌పల్లి, హైదరాబాద్–500085. ఆఫీసు చిరునామా: శ్రీ కిరణ్ మేకా, సోడెక్సో ఇండియా సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, 1 నుండి 17 అంతస్తు, కె.ఆర్.సి. టవర్ ites sez, నాలెడ్జ్ సిటీ, మాదాపూర్, హైదరాబాద్–500081. **ఆస్తి చిరునామా:** ఫ్లాట్ నం. 501, 5వ అంతస్తు, అయాతి లేక్ వ్యూ, బ్లాక్ –బి, చెంగిచెర్ల, బోడుప్పల్, హైదరాబాద్–500092.
బకాయి: 13–10–2026 నాటికి రూ. 49,88,068/– (నలభై తొమ్మిది లక్షల ఎనభై ఎనిమిది వేల అరవై ఎనిమిది రూపాయలు). అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు మొ॥వాటితో సహా పైన తెలిపిన మొత్తంపై కాంట్రాక్చువల్ రేట్ వంతున 14–10–2026 నుండి వర్తింపుతో భవిష్యత్ వడ్డీకూడా మీరు చెల్లించవలసి ఉంటుంది.
తనఖాపెట్టిన ఆస్తుల వివరణ: శ్రీ కిరణ్ మేకా, తండ్రి శ్రీ మేకా డి. రాజు పేరునగల SRO నారపల్లి వద్ద నమోదైన 13 జూన్, 2025న ఎగ్జిక్యూట్ చేసిన, నమోదిత సేల్‌డీడ్ డాక్యుమెంట్ నం. 5847/2025 ప్రకారం, SRO నారపల్లి పరిధిలో మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లా, మేడిపల్లి మండలం, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చెంగిచర్ల గ్రామం వద్దగల సర్వే నం. 59/ఏ మరియు 59/ఏఏలో ఖాళీ భూమిపై నిర్మించిన 3593.7 చ.గజాలు లేదా 3004.33 చ.మీటర్ల విస్తీర్ణపు భూమి మొత్తంలో 58.97 చ.గజాలు లేదా 49.30 చ.మీటర్ల విస్తీర్ణపు భూమి దామాషా అవిభాజ్యవాటాతో సహ ఒక కార్ పార్కింగ్‌తో కామన్ ఏరియా కలుపుకుని 1096 చ.అడుగుల ప్లింత్ ఏరియాతో అయాతి లేక్‌వ్యూ, బ్లాక్–బి, 5వ అంతస్తులో సెమీ ఫినిష్డ్ ఫ్లాట్ నం. 501 యావత్తూ మరియు **సరిహద్దులు:** ఉత్తరం: ఖాళీ, దక్షిణం: ఖాళీ, తూర్పు: ఖాళీ, పడమర: కారిడార్ మరియు లిఫ్ట్.
పైన తెలిపిన రుణగ్రహీత/లు అయిన మీరు ఈ నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా SARFAESI చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద ఈ నోటీసు నియమాలలో పైన తెలిపిన ప్రకారం భవిష్యత్ వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలతో మీరు పైన తెలిపిన బకాయిని తిరిగి చెల్లించుటలో విఫలమైతే సదరు చట్టంలోని ఇతర వర్తించు నిబంధనలు మరియు SARFAESI చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద వివరించిన ఏవేని లేదా అన్ని హక్కులను బ్యాంక్ వినియోగించుకుంటుంది. చట్టంలోని ఏవేని ఇతర నిబంధనల క్రింద అవసరమని భావించిన విధంగా అటువంటి ఇతర చర్యలు లేదా చట్టబద్ధమైన ప్రొసీడింగ్స్ చేపట్టుటకు బ్యాంక్ యొక్క హక్కుకు ప్రతికూలాభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఉంటుంది.
గమనిక: గతంలో బ్యాంక్ జారీ చేసిన డిమాండ్ నోటీసు ఉపసంహరించుకోబడినది. సదరు నోటీసు స్థానంలో ఈ నోటీసు మీకు జారీ చేయబడినదని గమనించగలరు.
తేది: 27–10–2026, సం/– అధీకృత అధికారి,
ప్రదేశం: హైదరాబాద్, భారతీయ స్టేట్ బ్యాంక్

ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్
నమోదిత కార్యాలయం: గ్రేప్ గార్డెన్, నం. 27, 3వ A క్రాస్, 18వ మెయిన్, కోరమంగళ 6వ బ్లాక్, కోరమంగళ , బెంగళూరు–560095
బహిరంగ ప్రకటన
బంగారు ఆభరణాల వేలం సహిత బిడ్ ఆహ్వాన ప్రకటన
దిగువ తెలిపిన రుణగ్రహీత దొండ్ల రాజేశ్వరి పలుమార్లు అభ్యర్థనలు చేసినప్పటికీ నిర్దిష్ట కాలవ్యవధిలోగా రుణం చెల్లించుటలో మరియు తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాలు విడిపించుకొనుటకు విఫలమైనారు.
దిగువ తెలిపిన రుణగ్రహీతలు ద్వారా తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాలు **మా శాఖ కార్యాలయం:# 16–11–1/1/2, శ్రీనివాస టవర్స్, 1వ అంతస్తు, సలీమ్ నగర్ కాలనీ, మలక్‌పేట్, హైదరాబాద్, తెలంగాణ–500036, రంగారెడ్డి, తెలంగాణ వద్ద 05–12–2026న ఉ.10.00గం. నుండి సా.4.30గం. వరకు బహిరంగ వేలంలో** విక్రయించబడతాయి. ఎటువంటి కారణం తెలియజేయకుండా ఏదేని బిడ్‌ను అంగీకరించు లేదా తిరస్కరించు హక్కు బ్యాంక్ కలిగి ఉంటుంది. ఒకవేళ వేలం అదేరోజున పూర్తి కానట్లైతే అదే నియమ నిబంధనలపై తదనంతర తేదీన అది నిర్వహించబడుతుందని గమనించగలరు. ఒకవేళ రుణగ్రహీత మరణించినట్లైతే వేలానికి సంబంధించిన నిబంధనలన్నీ నామిని/న్యాయవారసులకు వర్తిస్తాయి. వేలం తేదీలోగా ఎప్పటివరకు వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు చెల్లించవలసిందిగా రుణగ్రహీతకు ఇందుమూలంగా తెలియజేయడమైనది. లేనియెడల తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాలు విక్రయించబడతాయి మరియు ఏదేని మిగిలిన బకాయి వడ్డీ మరియు వ్యయాలతో రాబట్టుకోబడుతుంది.

రుణగ్రహీత పేరు	బ్యాంక్ శాఖ పేరు	తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాల వివరణ	సుమారు స్థూల బరువు (గ్రాములలో)	సుమారు విలువ (INR)
దొండ్ల రాజేశ్వరి	1723- దిల్‌సుఖ్‌నగర్	నెక్లెస్, చైన్, చెవి రింగులు, మాటీల్, రింగ్,నెక్లెస్, చైన్, చెవి రింగులు, మాటీల్, రింగ్,	144.5	₹ 16,50,000/-

ఆసక్తిగల పార్టీలు పైన తెలిపిన సమయం ప్రకారం వేలం తేదీన తాజా పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోగ్రాఫ్, చెల్లుబాటులోగల ఫోటో గుర్తింపు రుజువు మరియు చిరునామా రుజువుతో సహా వారి పాన్ కార్డ్‌తో బ్యాంక్‌కు పైన తెలిపిన శాఖ చిరునామాను దర్శించవచ్చును. అమ్మకం తదుపరి వివరాలు మరియు నియమ నిబంధనల కొరకు కాగోరు బిడ్డర్లు మా బ్యాంక్ వెబ్‌సైట్: **https://www.ujjivansfb.in/e-auctions** దర్శించవలసిందిగా కోరబడుతున్నారు మరియు **ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్** , # 16–11–1/1/2, శ్రీనివాస టవర్స్, 1వ అంతస్తు, సలీమ్ నగర్ కాలనీ, మలక్‌పేట్, హైదరాబాద్, తెలంగాణ–500036, రంగారెడ్డి, తెలంగాణ UJJ91143 వద్ద మా శాఖను కూడా సంప్రదించవచ్చును–**శ్రీ తన్నీరు దామోదర రావు–9704972384.**
వేలం అమ్మకం నియమ నిబంధనలు:
1. కాగోరు బిడ్డర్లు అతని/ఆమె ఐడి రుజువు, చిరునామా రుజువుతో సహా సీల్డు కవర్‌లో నిర్ణీత నమూనాలో తమ బిడ్లు/ కొటేషన్ దాఖలు చేయాలి. 2. నిర్ణీత నమూనాలో లేని బిడ్లు/ కొటేషన్ స్వీకరించబడదు. ఐడి రుజువు మరియు చిరునామా రుజువుతో సహ బిడ్లు/ కొటేషన్ **05–12–2026న ఉ.10.00గం. నుండి మ. 3.30గం.**వరకు **ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్** , పైన తెలిపిన శాఖ వద్ద దాఖలు చేయాలి. కొటేషన్‌ను తిరస్కరించు లేదా అంగీకరించు ప్రతి హక్కును బ్యాంక్ కలిగి ఉంటుంది. 3. సీల్డ్ బిడ్లు/కొటేషన్ **05–12–2026న ఉ.10.00గం. నుండి సా. 4.30గం.**వరకు అందుబాటులోగల బిడ్డర్ల సమక్షంలో వేలం అమ్మకం ప్రక్రియ నిర్వహించే అధికారి ద్వారా తెరువబడతాయి. 4. బిడ్లు తెరిచిన తరువాత కాగోరు బిడ్డర్లు ఆఫర్ ధర పెంచుకోవడానికి వారి మధ్య బిడ్డింగ్ పోటీ నిర్వహించుటకు వేలం అమ్మకం ప్రక్రియ నిర్వహించే అధికారి విచక్షణ మేరకు అవకాశం ఇవ్వబడుతుంది. పెంపుల మొత్తం వేలం అమ్మకం ప్రక్రియ నిర్వహించే అధికారి ద్వారా నిర్ణయించబడుతుంది మరియు అతని/ఆమె నిర్ణయం తుదిగా ఉంటుంది. 5. అత్యధిక మొత్తం కొరకు బిడ్స్ వేసిన పాల్గొనే బిడ్డరు వేలం అమ్మకం ప్రక్రియ నిర్వహించే అధికారి ద్వారా గెలుపొందిన బిడ్డరుగా ప్రకటించబడతారు. 6. గెలుపొందిన బిడ్డరు నగదు (అనుమతించదగు పరిమితి వరకు) లేదా డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా వేలం అమ్మకం ముగిసిన 3 (మూడు) పని రోజులలోగా పూర్తి అమ్మకం ధర (అనగా బంగారు ఆభరణాలకు అతను/ఆమె బిడ్ వేసిన ధర)ను డిపాజిట్ చేయాలి. పైన తెలిపిన విధానంలో అమ్మకం ధర మొత్తం డిపాజిట్ చేయుటలో గెలుపొందిన బిడ్డరు విఫలమైతే అప్పటి వరకు అతను/ఆమె డిపాజిట్ చేసిన స్థూల మొత్తాలు ఏ విధమైన నోటీసు లేకుండా జప్తు చేయబడతాయి మరియు బంగారు ఆభరణాలు బ్యాంక్ ద్వారా తగినదని భావించిన విధంగా తిరిగి వేలం లేదా ఏదేని ఇతర విధానంలో అమ్మకం కొరకు ఉంచబడతాయి. ఒకవేళ గెలుపొందిన బిడ్డరు బంగారు ఆభరణాలకు సంబంధించిన లేదా తదనంతరం విక్రయించబోయే ఏదేని మొత్తంలో భాగం కొరకు అన్ని క్లెయిములు కోల్పోతారు. 7. గెలుపొందిన బిడ్డరు అతని/ఆమె వ్యయం మరియు బాధ్యతపై అతని/ఆమె ద్వారా బిడ్ వేయబడిన బంగారు ఆభరణాలు బ్యాంక్ నుండి పూర్తి అమ్మకంధర చెల్లింపు తరువాత వెంటనే విడుదల చేయబడతాయి. అతను/ఆమె బంగారు ఆభరణాలు తీసుకొనే క్రమంలో చెల్లించవలసిన వర్తించు చట్టబద్ధ బకాయిలు/ పన్నులు/ఛార్జీలు కూడా భరించవలసి ఉంటుంది. గెలుపొందిన బిడ్డరు బ్యాంక్ పేరున ఆవశ్యక ఎక్నాలెడ్జ్‌మెంట్ లెటర్ ఎగ్జిక్యూట్ చేయాలి. 8. వేలం అమ్మకం ప్రక్రియ నిర్వహించే అధికారి ఎటువంటి కారణం తెలియజేయకుండా వేలం అమ్మకం వాయిదా వేయు/రద్దు చేయు మరియు / లేదా టెండరు / బిడ్/ఆఫర్‌లలో ఏదేని లేదా అన్నింటిని అంగీకరించు లేదా తిరస్కరించు మరియు ముందస్తు నోటీసు లేకుండా అమ్మకం నియమ నిబంధనలలో ఏదేని లేదా అన్నింటిని మార్పు చేయుటకు కూడా పూర్తి హక్కు కలిగి ఉంటారు. 9. అమ్మకం బ్యాంక్ నిర్ధారణకు లోబడి ఉంటుంది. 10. బంగారు ఆభరణాలు **" ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా మరియు " అక్కడ ఏమున్నదో అదే"** ప్రాతిపదికన అమ్మకం కొరకు ఉంచబడతాయి.
తేది: 27–10–2026 సం/– అధీకృత అధికారి, ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

ఏఈఈ పరీక్ష వాయిదా వేయాలి

- నవంబర్ 6న కాకుండా మరో తేదీన నిర్వహించాలి
- నిరుద్యోగులకు ప్రభుత్వం న్యాయం చేయాలి
- మాజీ మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్, అక్టోబర్ 26 (విజయక్రాంతి): నవంబర్ 6న జరగాల్సిన టీజీపీఎస్సీ ఆర్‌అండ్ బీ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (ఏఈఈ) పరీక్షను వాయిదా వేయాలని మాజీ మంత్రి హరీశ్‌రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అదే రోజు కేంద్ర ప్రభుత్వం నిర్వహించే ఎస్ఎస్‌సీ జూనియర్ ఇంజినీర్ (జేఈ) పరీక్ష కూడా ఉండటంతో 50 వేల మందికి పైగా సివిల్ ఇంజినీరింగ్ అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారని ఆయన సోమవారం ఎక్స్ వేదికగా స్పందించారు. ఎస్ఎస్‌సీ ఇప్పటికే పరీక్ష తేదీని ఖరారు చేసి వెబ్‌సైట్‌లో షెడ్యూల్ విడుదల చేసిందని తెలిపారు. రెండు పరీక్షలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఏ పరీక్షకు హాజరుకావాలో నిర్ణయించుకోలేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ సమస్యపై ఇప్పటికే పలుమార్లు మంత్రులు, అధికారులకు విజ్ఞప్తి చేయడంతో పాటు ముఖ్యమంత్రికి కూడా అభ్యర్థులు తమ సమస్యను తెలియజేశారని, అయినప్పటికీ ప్రభుత్వం నుంచి స్పందన లేదని విమర్శించారు. ప్రభుత్వం స్పందించకపోతే అభ్యర్థులు విలువైన ఉద్యోగ అవకాశాన్ని కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రెండు పరీక్షలకు హాజరయ్యే అవకాశం కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే నిర్ణయం తీసుకోవాలని కోరారు.

7న ఏఈఈ పరీక్ష

- రీషెడ్యూల్ చేసిన టీజీపీఎస్సీ
- జేఈ టెస్ట్ రాసే వారికే మినహాయింపు
- రెండింటికి దరఖాస్తు చేసిన ఆధారాలు చూపాల్సిందే
- టీజీపీఎస్సీ కమిషన్

హైదరాబాద్, అక్టోబర్ 26 (విజయక్రాంతి): తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) నిర్వహించే అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (ఏఈఈ) పరీక్ష తేదీపై కమిషన్ కీలక నిర్ణయం తీసుకుంది. అభ్యర్థుల విజ్ఞప్తులపై కమిషన్ స్పందించింది. కేంద్ర ప్రభుత్వ సంస్థ నిర్వహించే స్టాఫ్ సెలక్షన్ కమిషన్ జూనియర్ ఇంజినీర్ (జేఈ) పరీక్ష తేదీ, టీజీపీఎస్సీ ఏఈఈ పరీక్ష తేదీ నవంబర్ 6నే కావడం.. రెండు పరీక్షలకు ప్రిపేరైన అభ్యర్థులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. దీంతో పలువురు కమిషన్‌ను ఆశ్రయించారు. పరీక్ష తేదీని మార్చాలని విజ్ఞప్తి చేశారు. అభ్యర్థుల విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన టీజీపీఎస్సీ నవంబర్ 6న జరగాల్సిన ఏఈఈ పరీక్షను మరుసటి రోజుకు మార్చింది. నవంబర్ 7వ తేదీకి రీషెడ్యూల్ చేసింది. అయితే, రెండు పరీక్షల తేదీలు క్లాష్ అవుతున్న అభ్యర్థులు మాత్రమే ఈ సదుపాయం కోసం తగిన ఆధారాలు సమర్పించాల్సి ఉంటుంది. రెండు పరీక్షలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు సంబంధిత హాల్ టికెట్లు లేదా దరఖాస్తు పత్రాలను కమిషన్‌కు ఈ నెల 30వ తేదీ సాయంత్రం 5 గంటల గంటలలోపు అధికారిక ఈ–మెయిల్ ద్వారా పంపించాలని సూచించింది. నిర్ణీత గడువులోగా వచ్చిన విజ్ఞప్తులను మాత్రమే పరిశీలించి, పరీక్ష నిర్వహణకు తగిన ఏర్పాట్లు చేయనున్నట్లు స్పష్టం చేసింది.

